సీపీఐ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

విశాలాంధ్ర - పలాస: సీపీఐ శత జయంతి ఉత్సవాలు డిసెంబర్ 20 నుండి 26 వరకు జరుగుతాయని ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ పిలుపునిచ్చారు. సోమవారం కాశీబుగ్గ సీపీఐ కార్యాలయంలో పలాస మండల సమితి సమావేశం సిహెచ్ రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ మాట్లాడుతూ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సీపీఐ ప్రతి శాఖలో డిసెంబర్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడంపై ఆలోచన విరమించుకొని ప్రజలపై భారాలను తగ్గించి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలు ఆకాశానికి అంటుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును ఆయన ఖండించారు. తక్షణమే ధరలను అదుపు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టవంతం చేసి 14 రకాల నిత్యావసర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పలాస నియోజకవర్గ ఇన్‌చార్జ్ చాపర సుందర్ లాల్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చాపర వేణుగోపాల్, మండల కార్యదర్శి ఎం.వెంకట రమణ, నాయకులు గోరు వాసు, సుందర్‌రావు, మున్నా, పవన్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం నిరంతర ప్రక్రియగా అలవర్చుకోవాలి

- డా. బిఆర్ ఏయూ వీసీ ఆచార్య రజని

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: నూతన సాంకేతిక సాధనాలు నుంచి ఎంత సమాచారం తెలుసుకు ంటున్నప్పటికీ పుస్తక పఠనాన్ని మరిచిపోరాదని డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని అభిప్రాయపడ్డారు. చదువుతున్న కోర్సు పుస్తకాలతో పాటు సామాజిక, సాంస్కృతిక, సాహిత్య, సమకాలీన, సనాతన, విద్యా తదితర రంగాలకు చెందిన ఉత్తమ పుస్తకాల అభ్యసనమనేది నిరంతర ప్రక్రియగా అలవరుచుకోవాలని సూచించారు. విశాలాంధ్ర ప్రచురణ సంస్థకు చెందిన మొబైల్ వాహన పుస్తక ప్రదర్శనను సోమవారం కేంపస్‌లో వీసీ ఆచార్య కె.ఆర్.రజని ప్రారంభించి, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. దేశ విశిష్టతలు, చారిత్రత్మకమైన అంశాలు, మహానీయులు బయాగ్రఫీలు, వ్యక్తిత్వ వికాసాలు తదితర విషయాలుపై ప్రచురితమైన రచనలను విద్యార్థి దశలోనే చదవడం నేర్చుకోవాలని కోరారు. విద్యార్థులు, అధ్యాపకుల సౌకర్యార్థం ఈ విజ్ఞానదాయకమైన పుస్తక ప్రదర్శనను కేంపస్‌లో ఏర్పాటు చేయడం పట్ల విశాలాంధ్ర ప్రచురణా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రత్యేక అధికారి డా. కె.సామ్రాజ్యలక్ష్మీ, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, గౌరవ లైబ్రరీయన్ డా. కె. స్వప్నవాహిని, ఆర్ అండ్ డి - డీన్ డా. ఎన్.లోకేశ్వరి, విశాలాంధ్ర మొబైల్ వాహన ఇన్‌చార్జ్ నజీర్ ఖాన్, సహాయకులు ఎస్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ఎంపీ కలిశెట్టి

విశాలాంధ్ర - రణస్థలం: మండలంలోని పైడి భీమవరం గ్రామంలో జరిగిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చాలా ఉత్సాహభరితంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయనగరం పార్లమెంట్ సభ్యులు, ఐ.టీ అండ్ కమ్యూనికేషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు హాజరై స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సూచించిన మార్గదర్శకాలు, రాజకీయాలకు మార్గసూచిగా నిలుస్తాయని గుర్తుచేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు మార్గదర్శిగా ఉండే శక్తి టీడీపీ పార్టీకి ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా మహిళల సాక్షిగా సభలో సభ్యత్వం నమోదు చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి రౌతు శ్రీనువాసరావు, పిసిని జగన్నాథం నాయుడు, పిన్నింటి భానోజీ. నాయుడు, రామిరెడ్డి, ప్రసాద్ రమేష్, రాజు, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే

- డ్వామా పిడి సుధాకర్‌రావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్: జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్న మెటీరియల్ కాంపోనెంట్ పనులైన సిమెంట్ రహదారులు, సిమెంట్ కాంక్రీట్ కాలువల పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాల్సిందేనని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకర్‌రావు అన్నారు. సోమవారం రూరల్ మండలం కిష్టప్పపేట గ్రామంలో జరుగుతున్న కాంక్రీట్ రహదారి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ పనులు జరుగుతున్న సమయంలో ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణ చేయాలని, నిబంధనల మేరకు నాణ్యతను పాటించాలని ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం విధులతో చేపడుతున్న రహదారులు, కాలువల పనులతో పాటు ఇతర పనుల వలన గ్రామాల్లో శత శాతం మెరుగైన సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సీతారాం, ఈసి భాలముకుంద బాబు, ఇతర ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనపై మల్లగుల్లాలు

విశాలాంధ్ర - సోంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన నవంబర్ 1వ తేదీన ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఖరారైన నేపథ్యంలో స్థల పరిశీలన విషయంలో అధికార యంత్రాంగం మల్లగుల్లాలు పడుతున్నారు. దీపావళి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ పంపిణీకి శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో 1వ తేదీన ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ఆదేశాలతో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, పలాస ఆర్డీఓ ఎం.కృష్ణమూర్తి, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌లు కలిసి సభా స్థలి కోసం వివిధ గ్రామాల్లో ఆది సోమవారాల్లో పర్యటించారు. విస్తృతంగా పరిశీలించినప్పటికీ సోమవారం రాత్రి వరకు సభా స్థలి ఎక్కడ అన్నది ఇంకా కొలిక్కి రాలేదు. ముఖ్యమంత్రి పర్యటన కోసం ఆదివారం సాయంత్రం ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామాన్ని సోమవారం సోంపేట మండలం కొర్లాం గ్రామాన్ని, కంచిలి మండలం పద్మతుల గ్రామాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ పద్మతుల గ్రామానికి, ఎమ్మెల్యే అశోక్ ఈదుపురం గ్రామానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారులు ఇంకా ఒక నిర్ణయానికి రాకపోవడం, నవంబర్ 1వ తేదీ సమీపిస్తుండడంతో అధికార వర్గాల్లో ఏర్పాట్లు విషయంలో టెన్షన్ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఇంకా రెండు రోజులు మాత్రమే ఉండడంతో వేదిక ఖరారు చేసుకుని ఏర్పాట్లు పూర్తి చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా సోమవారం నుంచి ఈ ప్రాంతంలో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని మబ్బులు ఏర్పడడం, మేఘాలు ఆవరించడం, అక్కడక్కడ వర్షపు జల్లులు కురవడం పట్ల ముఖ్యమంత్రి పర్యటన సందిగ్ధంలో కూడా పడినట్లు తెలుస్తోంది. గత నెలలో కవిటి మండల రాజపురం గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినప్పటికి చివరి నిమిషంలో వాతావరణం అనుకూలించడం లేదంటూ ముఖ్యమంత్రి పర్యటన రద్దయిన విషయం తెల్సిందే. ఈసారి ఎక్కడ జరగబోతుందో వేచి చూడాల్సి ఉంది.

రక్తదాతలే ప్రాణదాతలు

- పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై దృష్టిసారించాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/ క్రైం: పోలీసు సిబ్బంది చేసిన రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో వేరే వ్యక్తి ప్రాణాలు కాపాడడానికి ఉపయోగపడుతుందని, రక్తదాతలే ప్రాణదాతలు అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డిలు అన్నారు. అమరవీరుల స్మారక ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం, అదేవిధంగా రిమ్స్ గవర్నమెంట్ హాస్పిటల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ క్రమంలో రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందికి బ్లడ్ డొనేషన్ ధ్రువీకరణ పత్రాలతో పాటు, రెడ్ క్రాస్ పతకాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసి చేతుల మీదుగా అందజేశారు. పోలీస్ సిబ్బందితో పాటు యువత, విద్యార్థులు ప్రజలు ఇలాంటి కార్యక్రమంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా టెక్కలి, కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో ఈనెల 29, 30 తేదీల్లో ఈ వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం సబ్ డివిజన్ డీఎస్పీ సిహెచ్ వివేకానంద, ఎల్.శేషాద్రి, సీఐలు అవతారం, ఉమామహేశ్వరరావు, సత్యనారాయణ, సూర్య నారాయణ, రెడ్ క్రాస్ చైర్మన్ బి.జగన్నాథం, ప్రతినిధులు చైతన్య కుమార్, మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డా .సూర్య ప్రకాష్, రంగనాథ్, శ్రీనివాస్, మురళీ కృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చెకుముకికి ఎంపికైన శ్రీ నారాయణ విద్యార్థులు

విశాలాంధ్ర - రణస్థలం: గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సంబరాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన శ్రీ నారాయణ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా వ్యాప్తంగా 36 మండలాలు, 3 నగరాల నుండి మండలానికి రెండు టీమ్‌ల చొప్పున ఎంపిక కాబడిన 75 టీమ్‌ల నుండి 225 మంది విద్యార్థులు పోటీ పడగా జిల్లాస్థాయిలో అత్యుత్తమ మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. రాజ్ కుమార్, పల్లవి, మనోహర్‌లు ఎంపికయ్యారు. వీరికి గైడ్ టీచరుగా కె.గోపి వ్యవహరించారు. వీరిని పాఠశాల డైరెక్టర్ కెల్ల మంజు భార్గవి, కరస్పాండెంట్ కె.గోవింద, ప్రిన్సిపల్ గౌరు నాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

భూ సమస్యలకు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర- జలుమూరు: రెవెన్యూ సదస్సుల ద్వారా గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. గతంలో భూములు రీ-సర్వే జరిగిన గ్రామాల్లో తప్పుగా నమోదు కాబడిన వాటిని సరి చేయుటకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని గతంలో భూములు రీ సర్వే జరిగిన సమయంలో భూములు విస్తీర్ణంపరంగా తేడాలో ఉన్నచో వాటికి సంబంధించిన వాటిని సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకున్న వాటికి కూడా పరిష్కారం లభిస్తాయన్నారు. పట్టాదారుడు ఎవరైనా మరణిస్తే వారి యొక్క భూమిని వారి వారసులకు సరైన ఆధారాలతో మార్పు చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.లక్ష్మీనారాయణ, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కవిటి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఇటీవల కర్నూలులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కవిటి ఎస్విజే విద్యాసంస్థలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.తిరుపతి (సీమూరు) 4/400 రిలేలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థి తిరుపతి అలాగే శిక్షణ అందజేసిన పిఈటి జే ముకుం దరావుకు ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ బెందాళం అశోక్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బెందాళం రమేష్, ఎస్విజె విద్యా సంస్థలు కరెస్పాండెంట్ బివివి ప్రసాద్ రావుతోపాటు ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విజె విద్యాసంస్థల హెడ్ మాస్టర్ బి.జగ్గారావు, ఎం.భాస్కర్ రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మామిడి శాశ్వత టీడీపీ సభ్యత్వం

విశాలాంధ్ర-జలుమూరు: టీడీపీ చేపడుతున్న పార్టీ సభ్యత్వ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పాతపట్నం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. బ్రతికుంటే టీడీపీలో బ్రతకాలని పార్టీ సిద్ధాంతాలకు పనిచేసే వారికి గుర్తింపు ఉన్నటువంటి పార్టీ టీడీపీ అని అన్నారు. అతి తక్కువ కాలంలో పార్టీ కోసం సేవ చేసిన తను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుల సహకారంతో తనకి గుర్తింపు లభించిందన్నారు.

ఇంటర్న్‌షిప్‌పై అవగాహన

విశాలాంధ్ర - టెక్కలి: నూతన విద్యా విధానంలో డిగ్రీ చదువుతున్న ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వివిధ కంపెనీలు అందిస్తున్న ఇంటర్న్‌షిప్‌పై అవగాహన కార్యక్రమం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణ్ సంస్థ ప్రతినిధి బి.శ్రీధర్ మాట్లాడుతూ ఇంటర్న్ షిప్ రెండు రకాలు అని ఒకటి ఉద్యోగ అవకాశాలను పెంచి నైపుణ్యాలను కలిగించేది, మరొకటి పరిశోధన పట్ల ఆసక్తిని పెంచేదని, విద్యార్థులు దేనినైనా ఎంచుకోవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సతీష్ కుమార్, అధ్యాపకులు హేమరాజు, త్రినాధరావు, జగన్నాథ బిసోయి, సత్యనారాయణ, శాంతన కుమార్ పాల్గొన్నారు.

వైసీపీ దురాగతాలే రైతుల కొంపముంచింది

- భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభ: ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: గత వైసీపీ ప్రభుత్వం చేసిన దురాగతాల కారణంగానే రైతులు భూములపై సమస్యలు ఏర్పడి కొంప ముంచిందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం రావి కండిపేటలో భూముల రీ సర్వే సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల భూములకు రక్షణ లేకుండా గత ప్రభుత్వం సర్వేలు నిర్వహించి వరల్డ్ బ్యాంకు నిధుల కోసం భూములన్నీ జగన్మోహన్ రెడ్డి పేరున ఏర్పాటు చేసి సొంత భూములు గల రైతులను మోసం చేశారని వివరించారు. రావికండి పేటలో 336 ఎకరాల భూమి ఉందని దీనికి సంబంధించి కొంతమంది రైతులకు పట్టా పేరు తప్పు పడిందని, రికార్డుల మేరకు తన భూమి సరిగా లేదని, ఆధార్ లింకు, ఎల్ పి ఎం సబ్ డివిజన్, తక్కువ విస్తీర్ణం ఉన్నటువంటి ఫిర్యాదులు అందాయి. చిన్న పేట గ్రామానికి చెందిన 59 ఎకరాలు ఇనాం భూములపై తమకు ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరగడం లేదని రైతులు ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నారు. గ్రామంలో గోడ గల వీధికి సిమెంట్ రోడ్డు, అచ్చన్నపేట, రావికండిపేట స్మశానాలకు వెళ్లే రహదారి నిర్మాణం కోసం, పాఠశాల పక్కన పబ్లిక్ కుళాయి ఏర్పాటు కోసం గ్రామస్తులు వినతులు అందించారు. ఈ కార్యక్రమంలో నేను ఈ రెందు తమ్మినేని గీత సాగర్, గోవిందరావు, ఢిల్లేశ్వర్ రావు, భాస్కర్‌రావు, మొదలవలస ప్రభాకర్ రావు, సత్యనారాయణ, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పేరుకుపోయిన చెత్త

విశాలాంధ్ర -జలుమూరు: నియోజకవర్గ కేంద్రం పాతపట్నం నీలమణి అమ్మవారు ఆలయ సమీప ప్రధాన రహదారి పక్కన చెత్త నిల్వ ఉండడంతో కంపుతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు వాటికి ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమిస్తున్నా మారుమూల గ్రామాల్లోనే కాదు నియోజకవర్గ కేంద్ర ప్రధాన రహదారి పక్కనే ఇటువంటి చెత్త పేరుకు పోయిందని కనీసం అధికారులు చూసిన చూడనట్లు వ్యవహరించడమే ప్రధాన కారణమని పలువురు విమర్శిస్తున్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - నరసన్నపేట: పట్టణంలో ఎరువుల దుకాణాలను సోమవారం రెవెన్యూ, వ్యవసాయ శాఖలకు చెందిన అధికారులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సుగుణ ట్రేడర్స్, శ్రీరామ ఫెర్టిలైజర్స్ షాప్, రైతు రామా డిపో, వెంకటలక్ష్మీ డిపోలను సందర్శించి, ఎరువుల రికార్డులను పరిశీలించారు. అనంతరం వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.రవీంద్ర భారతి మాట్లాడుతూ రానున్న రబీ సీజన్‌లో రైతులు పండించే వరి, మొక్కజొన్న పంటలకు ఎరువులను అధిక ధరలకు అమ్మకాలు చేయకుండా, ప్రభుత్వ నిబంధనల మేరకు ఎరువులను రైతాంగానికి విక్రయించి, రశీదులను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డి.టి, డి.రామ కృష్ణ, మండల వ్యవసాయాధికారి, కె.సునీత పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-సోంపేట: రైతు సేవా కేంద్రాల ద్వారా వచ్చే డిసెంబర్ మొదటి వారానికి కల్లా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని విధాలుగా సిద్ధం కావాలని మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం సోంపేటలో రైతు సేవా కేంద్రాల వ్యవసాయ సహాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలపై చర్చించి సూచనలు చేశారు. వచ్చే రబీ పంట కాలానికి వ్యవసాయ సేవలకు సిద్ధం కావాలని కోరారు. రబీలో ఆరుతడి పంటల విస్తీర్ణం పెంచేందుకు రైతులకు సిద్ధం చేయాలని కోరారు. వరి పంట కోత ప్రయోగాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - కవిటి: ప్రకృతి వ్యవసాయ పంటలతోనే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జె.తులసయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం కవిటి తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ బి.మురళీమోహన్ సమక్షంలో ప్రకృతి సహజ సిద్ధంగా పండించిన పంటలను, ఆకుకూరల ప్రదర్శన నిర్వహించి విక్రయించారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ ఎం.కృష్ణమూర్తి, ఈవోపీఆర్డీ శివాజీ పాణిగ్రహి, ఆర్ఐ రమణమూర్తి, ఏపీఎం గోవిందరావు, వీఆర్వోలు వజ్జ గిరిబాబు, సల్ల నారాయణ, ఎంపీఈఓ లలిత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్వాతి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల్లోనే అనధికారికంగా బార్‌లు

బెల్ట్ షాపులకు వేలం పాటలు

విశాలాంధ్ర - పలాస/మందస: కూటమి ప్రభుత్వం చేస్తున్న నూతన మద్యం పాలసీ విధానంతో మద్యం షాపుల పాటదారులకు, సిండికేట్ వ్యవస్థకు కాసుల పంట కురుస్తోంది. గత వైసీపీ పాలనలో ప్రభుత్వమే మద్యం షాపులను ఏర్పాటు చేసి నియమించుకున్న తాత్కాలిక సిబ్బందితో మద్యం అమ్మకాలు జరిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం అమ్మకాలకు సంబంధించి నూతన పాలసీ విధానానికి శ్రీకారం చుట్టడంతో మద్యం వ్యాపారుల హంగామా ఎక్కువగా కనిపిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పలాస నియోజవర్గం పరిధిలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీతోపాటు మందస, పలాస, వజ్రపు కొత్తూరు మండలంలో రాజకీయ పార్టీలు తమ సిద్ధాంతాలను జెండాలను పక్కనపెట్టి మద్యం సిండికేట్ వ్యవస్థగా తయారై మద్యం షాపులను ఏర్పాటు చేసుకున్నారు. అయితే మద్యం షాపుల్లో ప్రభుత్వ ఎంఆర్‌పి ధర ఎక్కడా కనిపించడం లేదు. ఒక్కొక్క సీసాపై 10 నుండి 20 రూపాయల వరకు అదనంగా వేసి మందుబాబుల నుండి వసూళ్లు చేస్తున్నారు. మద్యం షాపుల్లోనే నిబంధనలకు విరుద్ధంగా అనధికార బార్‌లను తెరిచారు. అనేక చోట్ల ప్రజల నివాస గృహాల మధ్యలోనూ, ప్రభుత్వ కార్యాలయాల పక్కనే మద్యం షాపులు ఏర్పాటు చేసి నడుపుతుండడం పట్ల ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. మద్యం సిండికేట్ వ్యవస్థ ఏర్పాటు అయిన తర్వాత మద్యం షాపులు ఎక్కడ ఏర్పాటు చేసుకున్న పర్వా లేదన్న ఆలోచనతోను ఎక్సైజ్ శాఖ తమ అడుగుజాడల్లో, కను సన్నల్లో నడుస్తుందన్న భావంతో మద్యం షాపులు జనావాసాలు ప్రభుత్వ కార్యాలయం మధ్యలో ఏర్పాటు చేశారన్న ప్రచారం జరుగుతుంది.

మద్యం బెల్ట్ షాపులకు వేలం పాటలు...

పలాస నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో మరింత ఎక్కువ మద్యం అన్ని వేళల్లో అందుబాటులో ఉండే విధంగా మద్యం బెల్ట్ షాపుల ఏర్పాటుకు ప్రత్యేక వ్యూహ రచన చేస్తున్నారు. తక్కువ కాలంలో అధిక లాభాలు అర్జన కోసం ఇటువంటి ఆలోచనలు చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఒక్కొక్క పంచాయతీలో జనాభా ప్రాతిపదికగా మద్యం బెల్ట్ షాపులు అనధికారికంగా ఏర్పాటు చేస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వాహకులు ఒక ఏడాదికి (ఒక్కొక్క పంచాయతీలో) లక్ష రూపాయల నుండి లక్ష యాభై వేల రూపాయల వరకు వేలం పాటలో పాల్గొని బెల్ట్ షాపును దక్కించుకుంటున్నారు. బెల్ట్ షాప్‌ల నిర్వాహకులు గ్రామ పెద్దలకు నెలసరి మాముళ్ల ఇవ్వడానికి ఒప్పందాలు జరుగుతున్నాయి. మొత్తానికి మద్యం ప్రియుల నుండి అధిక రేట్లను సిండికేట్లు వసూలు చేస్తున్నారు. దీంతో మద్యం ప్రియులు ఆర్థికంగా నష్ట పోతున్నారు. ప్రభుత్వం కూడా ఎం.ఆర్.పి ధరలను కూడా మద్యం రకాలపై విపరీతంగా పెంచడం పట్ల మందు బాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాల్లో బెల్ట్ షాపులను అరికట్టాలి

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాట్లు చేసేందుకు మద్యం సిండికేట్లు సన్నాహాలు చేస్తున్నారు. వీటిని అరికట్టాలి. గత ప్రభుత్వంలో మిగిలి ఉన్న మద్యం సీసాలపై అధిక ధరలను వేసి ప్రస్తుత మద్యం నిర్వాహకులు అమ్మకాలు చేస్తున్నారు. దీనిపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో బెల్ట్ షాపులు నివారించకపోతే తమ పార్టీ తరపున ప్రజలతో కలిసి పోరాటం చేస్తాం.

సీపీఐ నాయకులు చాపర వేణుగోపాల్

రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రణస్థలం : రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. చిత్తశుద్ధితో, శక్తివంచన లేకుండా అంకితభావంతో పనిచేస్తానని శ్రీనివాసరావు అన్నారు. కులం కన్నా సమాజం గొప్పదని సమాజం కంటే దేశం గొప్పదని భావనతో, పని చేస్తానని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో నిబద్ధతతో క్రమశిక్షణతో ఉంటానని, వేదికను అలంకరించిన పెద్దల ఆశీస్సులతో, అందరి సమక్షంలో దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నట్లు శ్రీనివాస రావు తెలిపారు.

విద్యుత్ చార్జీలు బాదుడే... బాదుడు : ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి : సంపద సృష్టించి ప్రజలకి పంచి పెడతానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రజల కాయ కష్టం దోచుకునేందుకు సన్నద్ధమయ్యారని స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు దుయ్యబట్టారు. ఈ మేరకు సోమవారం లండారిపుట్టుగలో తన క్యాంపు కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. సామాన్య ప్రజలకు దీపావళి కానుకగా విద్యుత్ చార్జీలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం గొప్ప గిఫ్ట్ ఇచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికే నిత్యవసరాల ధరలు ఆకాశాన్ని తాకిన నేపథ్యంలో తాజాగా విద్యుత్ వినియోగ చార్జీలను పెంచుకునే అవకాశాన్ని డిస్కం లకు ఆమోదం తెలిపి పండగకు గొప్ప బహుమతిని రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిందని ఎద్దేవా చేశారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ ప్రకటన చేస్తూనే, రాష్ట్ర ప్రజలపై 6070 కోట్లు విద్యుత్ వినియోగ భారాన్ని మోపుతూ కనికరం లేకుండా కరెంట్ షాక్ కు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక చేతితో ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల పంపిణీ దీపావళి నుంచి చేస్తామని చెబుతూ... ఆ దీపావళికి బోనస్ గా ప్రభుత్వం మరో చేతితో సామాన్యుల శ్రమను దోచుకునేందుకు సిద్ధమైందని తెలిపారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలను పెంచబోమంటూ..ఎన్నో ప్రకటనలను గుప్పించిన చంద్రబాబు అధికారం లోకి వచ్చి నాలుగు నెలలు అవగానే తన నిజస్వరూపాన్ని చూపించారని తీవ్రస్థాయిలో రామారావు విమర్శించారు. గడిచిన ఆరు మాసాలుగా సంక్షేమ పథకాలు అందక లబ్ధిదారులు ఎన్నో అవస్థలు పడుతున్నారని, ఇటువంటి పరిస్థితులలో వారిని ఆదుకోవాల్సింది పోయి మరింత ఆర్థిక భారాన్ని వారిపై పెట్టారని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, ఎన్నికల్లో ఇచ్చిన ప్రకటనలు కూడా అమలు చేయకపోవడం ద్వారా చంద్రబాబు బుద్ధి బహిర్గతమైందని తెలిపారు. పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను అందుకోలేక ఘోరంగా విఫలమైందని చెప్పారు. అప్పటివరకు కొనసాగుతున్న సంక్షేమ పథకాలకు అదనంగా సూపర్ సిక్స్ ద్వారా మరిన్ని పథకాలను అందిస్తామని హామీలు గుప్పించడంతో ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు పలికారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు తెలిపి తమకంటిని తమ చేతి వేలితోనే పొడుచుకున్నట్టు తమ వద్ద పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ప్రజల్లో పాలనపై వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో వారి దృష్టిని మరలించేందుకు చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ ను తమ అనుకూల మీడియా ద్వారా ప్రయోగిస్తున్నట్టు ఎమ్మెల్సీ రామారావు ఆరోపించారు.

- పోలీస్ స్టేషన్ ముట్టడిస్తాం... మాజీమంత్రి సీదిరి అప్పలరాజును గృహనిర్బంధించడాన్ని ఎమ్మెల్సీ రామారావు తీవ్రంగా ఖండించారు. ఒక ప్రణాళిక ప్రకారం వైసీపీ కార్యకర్తలను వేధిస్తున్నారని మా పైనే భౌతిక దాడులకు దిగుతూ మళ్లీ మా కార్యకర్తలపైనే అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న పలాసలో జరిగిన సంఘటన తీవ్ర భయాందోళనలను రేకెత్తించిందని అన్నారు. సాక్షాత్తు పోలీస్ స్టేషన్లోనే పోలీసుల సమక్షంలోనే పిడుగుద్దులను గుద్దుతూ వైసిపి నాయకుల పైకి దౌర్జన్యం చేసిన సంఘటన సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా బహిర్గతమైందని అన్నారు. ఆ దృశ్యాలను చూసిన వారు ఎవరైనా ఆ సంఘటనను ఖండించాల్సిందే అంటూ తెలిపారు. ఈ విధంగా కూటమి పాలన రాష్ట్రంలో నడుస్తోంది అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మూడు పార్టీలు కలిసి చక్కటి పాలనను అందిస్తారని ప్రజలు అవకాశం ఇస్తే వైసిపి శ్రేణులను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతూ.. మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు చేస్తూ.. శాంతి భద్రతలను క్షీణింపచేసి.. రౌడీయిజం ద్వారా రెడ్ బుక్ పాలనను పోలీసుల ద్వారా అమలు చేపిస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. పలాస ఘటనలో వైసిపి శ్రేణులపై దాడులకు పాల్పడిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో జిల్లా నాయకత్వంతో కలిసి పోలీస్ స్టేషన్‌ను ముట్టడిస్తామని శాసనమండలి సభ్యులు నర్తు రామారావు తీవ్రంగా హెచ్చరించారు.

ఎన్డీఏ ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి

- పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యం
- కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధి
- అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఎన్డీఏ ప్రభుత్వంతో గ్రామాలు అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం తొగరం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో 1.39 కోట్ల రూపాయలతో నిర్మిం చిన అభివృద్ధి పనులకు సోమవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పీ ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తొగరాం గ్రామంలో 1.39 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని స్పష్టం చేశారు. కూట మి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి బాట లో నడుస్తాయని పేర్కొన్నారు.మహాత్మ గాం ధీజీ కలగన్న గ్రామ స్వరాజ్యం సాధించడం కోసమే పల్లె పండుగ నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వం పై పెంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుం డా పల్లె ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ఏ గ్రామంలో ఏ పనులు అవసరమో వాటిని పూర్తి చేసేం దుకు అందుకు కావలసిన నిధులు కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. మంచి పాలన అందించడమే పాలకుల లక్ష్యమని అందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపా యాలు పెద్దఎత్తున కల్పించేందుకు మును పెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయ తీల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో సిసి రోడ్లు, బిటి రోడ్లు, నీటి సంరక్షణ ట్రెంచులు, గోకులాలను పెద్ద ఎత్తున అన్ని గ్రామాల్లో నిర్మిస్తామన్నారు. ఉపాధి నిధులతో ఆమదాలవలస మండలం లో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేస్తామన్నారు. మంచి కార్యక్రమాన్ని రూపు దిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తూ పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేస్తుందని వివరించారు. అనంతరం అభిమానులు రవికుమార్ను సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో వెంకట్రావు, ఏపీవో లక్ష్మీనరసమ్మ, ఏవో మెట్ట మోహనరావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ చంద్ర మౌళి, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మాజీ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి జిల్లా కార్యద ర్శి సనపల డిల్లేశ్వర రావు, టిడిపి లీగేల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి తమ్మినేని విద్యాసాగర్,ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, పార్టీ సీనియర్ నాయకులు మొదలవలస రమేష్, బోర గోవిందరావు, తమ్మినేని అప్ప లనాయుడు, ఎండ అప్పలనాయుడు, వండాన ఉదయ్ కుమార్, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, బొడ్డేపల్లి గౌరీపతి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం జింకిభద్ర గ్రామానికి చెందిన తాళ్ల లోకనాథం (62) సోమవారం వేకువజామున పాముకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదివారం సాయంత్రం జింకిభద్ర సమీపంలో పొలానికి వెళ్లిన లోకనాథంను పాము కాటు వేసింది. బాధ పడుతూ ఇంటికి చేరుకుని అక్కడ నుంచి సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ నుంచి శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం వేకువజామున లోకనాథం మృతి చెందడంతో జింకిభద్ర గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. లోకనాథంకు భార్య అప్పలమ్మతో పాటు ముగ్గురు కుమారులు ఉన్నారు.

టీడీపీలో చేరిన పెద్దపేట వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో పెద్దపేట వీధికి చెందిన వైసిపి నాయకులు సోమవారం టిడిపిలో చేరారు. వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వైశ్యరాజు జయరాజ్, వైశ్యరాజు సాంబ మూర్తిరాజు, కిల్లంశెట్టి వెంకటరమణమూర్తి తదితరులను ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి టిడిపి కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, గొద్దు చిట్టిబాబు, ప్రతినిధులు, కింజరాపు రామారావు, బోయిన సతీష్‌కుమార్, సరిపల్లి మధు, పొట్నూరు నర్సింహమూర్తి, కోరాడ రామచంద్రరావు, దొడ్ల మల్లేశ్వరరావు, కేలం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నాగవంశీయులకు సంక్షేమ నిధి ఏర్పాటు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : అత్యంత వెనుకబడిన కులాల్లో ఒకటైన నాగవంశంలో, పేదల సంక్షేమానికి ఒక నిధిని ఏర్పాటు చేయాలని నగరానికి చెందిన వివిధ రంగాల ప్రతినిధులు నిర్ణయించారు. ఆదివారం అంబేద్కర్ ఆడిటోరియంలో సర్వసభ్య సమావేశం అధ్యక్షత వహించిన మల్లిక సూర్య నారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన గుర్రం జాషువా అవార్డు గ్రహీత కవి జర్నలిస్టు నల్లి ధర్మారావు సంఘం బలో పేతానికి అందరూ కృషి చేయాలని కొనియాడారు. కులానికి చెందిన ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర రంగాల్లో పనిచేస్తున్న ప్రతినిధులు సమావేశం అయ్యారు. ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఆర్థికంగా ప్రోత్సాహం ఇవ్వడం, పేద కుటుంబాల సంక్షేమానికి అండదండగా ఉండటం వంటి కార్యక్రమాలతో పాటు, నగరంలో ఒక సంక్షేమ భవనాన్ని నిర్మించుకోవడానికి కూడా కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది.

- పట్టణ నూతన కమిటీ... ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రకటించారు అధ్యక్షుడిగా ముని శ్రీనివాసరావు, సెక్రెటరీగా మొఖర వెంకట మల్లేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా నల్లి అప్పలనాయుడు, ఆర్గనైజేషన్ సెక్రటరీగా బోణ రాజేశ్వరరావు, కోశాధికారిగా కొన్ని సూరి ప్రకాష్, ఉపాధ్యక్షులుగా కనకల రామారావు బోణి వెంకట రవి శంకర్ రాంబుక్త సత్యనారాయణ. సహాయ కార్యదర్శిగా కంటూబుక్త బుచ్చిబాబు, బోనెల ప్రసాదరావు, మొఖర ధర్మారావు, కార్యవర్గ సభ్యులుగా డొంక అప్పారావు, అనకాపల్లి రామారావు , జరజాపు నారాయణరావు, కాళ్ల రాజు అనకాపల్లి ఆనందరావు, కనకల సత్తిబాబు, కనకల శ్రీనివాసరావు, రాంబోక్త బుచ్చిబాబు, కనకల శివకుమార్, బోణ శంకర్. వీరంతా నూతల కార్యవర్గంగా ఎన్నికైన జరిగింది. ఈ కార్యక్రమంలో పొడుగు శ్యాంసుందర్ ఒకరు నారాయణమూర్తి కంటుబుక్త నూకరాజు, డొంక శ్రీరాములు, రాంబిల్లి రామారావు, కొండల సూర్యనారాయణ, తదితర కుల పెద్దలు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు.

నవంబర్ 6, 7 తేదీల్లో నాక్ బృందం పర్యటన

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఉన్నత విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం లో భాగంగా ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 6, 7 తేదీల్లో నాక్ బృందం పరిశీలించ నున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ఎస్ ఎన్ స్వామి తెలిపారు. సోమ వారం విలేకరులతో మాట్లాడుతూ 2016లో నాక్ బృందం పరిశీలించి 2.02 క్రెడిట్ గ్రేడ్ పాయింట్స్ ఆన్ ఎవెన్యూస్ అందించారని వివరించారు. ఈ స్థాయి నుంచి ఏ ప్లస్ గ్రేడ్ కు తీసుకువెళ్లే దిశగా నిరంతరం తమ అధ్యా పకులతో కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఐదేళ్ల కు ఒకసారి ఈ బృందం పరిశీలన చే స్తుందని అన్నారు. అవసరమైన మౌలిక వసతులు, వనరులు కల్పనలో సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. అంశాలను నాక్ బృందం గ్రేడ్ పాయింట్ అందించడంలో నిర్ణయం చేస్తుందన్నారు. గతంలో అరకొర వసతులు ఉండడం వలన రెండో సైకిల్లో నవంబర్ 6, 7 తేదీల్లో బృందం పరిశీలించ నుంది. నాక్ బృందంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ హోదాలో ఉన్న వ్యక్తి చైర్మన్ గాను, యూనివర్సిటీలో ప్రొఫెసర్ హోదాలో ఉన్న వ్యక్తి మెంబర్ కోఆర్డినేటర్ గాను, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ మెంబర్ హోదాలోనూ బృందం ఉంటుందని వీరు కూడా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు బృందంలో ఉంటారన్నారు. ఏడు అంశాల పైన బృందం పరిశీలన ఉంటుందన్నారు ఈ ఏడు అంశాలకి 4000 మార్కులు ఉంటాయని, ఫోర్ పాయింట్ ర్యాంకు వస్తే ఏ ట్రిబుల్ ప్లస్ వస్తుందని తెలి పారు. పాఠ్యాంశాలు ఏ స్థాయిలో ఉన్నాయి, విద్యార్థులకు ఎంతవరకు అర్థం అవుతు న్నా యి అనే అంశం పైన అలాగే బోధన అభ్యా సం మూల్యాంకనం పైన పరిశోధ నాత్మక అంశం సమాజాభివృద్ధికి తోడ్పాటు వంటి కార్యక్రమాల పైన బృందం పరిశీలన చేస్తుం దన్నారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్టూడెంట్ ప్రోగ్రెసివ్ పరిపాలనా పరమైన అంశాలు ప్రత్యేకమైన పోకడలు వంటి వాటిపై గ్రేడులు నిర్ణయించి పడతాయి అన్నారు.

బిఎ, బీకాం లలో అదనపు సెక్షన్లు... ఇప్పటికే బిఏ బీకాం లో జనరల్ తరగతులు నడిచేవని, ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జాతీయ నూతన విద్యా విధానం లో భాగంగా డిగ్రీలో సింగిల్ మేజర్ కోర్సులు ప్రవేశపెట్టగలిగాము అని వివరించారు. బిఏ లో పొలిటికల్ సైన్స్, హిస్టరీ, బీకాం లో కం ప్యూటర్ సైన్స్ అదనపు తరగతులు మంజూ రయ్యాయని అన్నారు. 5 ఎకరాల ఆవరణలో కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని. దీని కి కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు యూనివర్సిటీ కమిషన్ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తాను కూడా నాక్ బృందంలో ఎంపిక య్యానని ఇతర రాష్ట్రాల్లో డిగ్రీ కాలేజీల పరిశీలనకు వెళ్ళ నున్నానని కూడా తెలిపారు. అధ్యాపకులు విద్యార్థులు అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. నాక్ బృందం పరిశీలించిన తర్వా త మంచి గ్రేడ్ వస్తే మరిన్ని నిధులతో కళాశాల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సభ్యత్వంతో టీడీపీ పార్టీని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - టెక్కలి : పార్టీ సభ్యత్వంతో టీడీపీ పార్టీని బలోపేతం చేయాలని మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు అన్నారు. ముందుగా స్థానిక కిల్లిపోలమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024-2026 కు సంబంధించి టిడిపి పార్టీ సభ్యత్వం నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభ్యత్వం పొందిన వారికి 5 లక్షల ఇన్స్యూరెన్స్ వర్తిస్తున్నటు తెలిపారు. ప్రతి ఒక్కరూ టిడిపి పార్టీలో సభ్యత్వం తీసుకోవాలిని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోళ్ల లావకుమార్, మామిడి రాము, మట్ట సుందరమ్మ, పురుషోత్తం, కోళ్ల కామేష్, దల్లి ప్రసాద్ రెడ్డి,టిఎస్ఎన్ రమణ, లాడీ శ్రీనివాస్, బసవల అప్పలస్వామి, కోరాడ రాంప్రసాద్, కోనారి శ్రీను, దోని కొండలరావు, లైశెట్టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమం వలన పార్టీకే కాదు మన కుటుంబాలకే లాభం ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్రంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు పార్టీ శ్రేయస్సు కోసం కాకుండా మన కుటుంబ సభ్యులు బాగోగుల కోసం ఎంతో ఉపయోగ పడుతుందని నరసన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం జలుమూరు మండలం కరవంజ గ్రామంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్త అభిమాని 100 రూపాయలు ఇచ్చి సభ్యత్వం చేస్తే ప్రణాళిచేత కుటుంబంలో వ్యక్తి మరణిస్తే పార్టీ ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని గుర్తు చేశారు. సభ్యత్వం కేవలం గుర్తింపుకే కాదని మన కుటుంబాల ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకోవాలని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. గతంలో ఏ పార్టీలో కల్పించని బీమా కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కల్పించిందని గుర్తు చేశారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, మాజీ సర్పంచ్ జుత్తు అప్పలనాయుడు, జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, జిల్లా మహిళా కార్యదర్శి గురుబిల్లి ఝాన్సీ రాణి, సీనియర్ సర్పంచ్ దుంగ స్వామి బాబు, సీనియర్ టిడిపి నేత గుండు మన్మధరావు, సంపత్ రావు శ్రీరాములు, పలువురు నేతలు అభిమానులు పాల్గొన్నారు.

తమ్మిరెడ్డిని కలిసిన కోత

విశాలాంధ్ర - పలాస : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివ శంకర్ ను పలాస నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. కూటమి ప్రభుత్వం చైర్మన్‌గా నియమించిన సందర్భంగా ఆయన స్వగృహంలో దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - సోంపేట : విద్యార్థుల చదువుల పట్ల వారి తల్లిదండ్రులు కూఆ బాధ్యతగా వ్యవహరించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.మోహనరావు, ఎజిఎంసి వి.రజనీకుమారి పేర్కొన్నారు. కళాశాలలో సోమవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియెట్ దశ చాలా కీలకమని పేర్కొన్నారు. ఈ దశలో విద్యార్థులను ప్రతి రోజు కళాశాలకు పంపించడం, తిరిగి సకాలంలో ఇంటికి చేరుకున్న విషయాలను గమనించాలని కోరారు. ఇంటి వద్ద పాఠ్యాంశాలు చదువుకునేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో తల్లిదండ్రుల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకి మతి భ్రమించింది
మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ ఆగ్రహం

విశాలాంధ్ర - పలాస : మాజీ మంత్రి డా.సీదిరి అప్పల రాజుకు మతిభ్రమించిందని పలాస మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని ఒక చెంపపై కొడితే రెండో చెంపపై కార్యకర్తలు కొడతారని మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ హెచ్చరించారు. వైసిపి పాలనలో గత ఐదేళ్లుగా అప్పల రాజు సెటిల్మెంట్ రారాజుగా పేరుగాంచారని, కొండలు ప్రభుత్వ భూములు కబ్జా చేశారని ఆరోపించారు. తన కుమార్తె పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఫేక్ వీడియోలు పెడుతున్నారని ఇంతకాలం సహిస్తూ వచ్చానని ఇక సహించేదే లేదని శివాజీ ఘాటుగా స్పందించారు. ఫేక్ వీడియోలపై పోలీసు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి అనంతరం ఆ ఫేక్ వీడియోలు పెట్టిన వారి ఇంటికి వెళ్లి నిలదీస్తానని, ఈ కార్యక్రమం రేపటి నుంచి ప్రారంభిస్తానని చెప్పారు. తన కుమార్తె శిరీష పద్ధతి ప్రకారం రాజకీయాలు చేస్తుందన్నారు. గతంలో మాజీ మంత్రి అప్పలరాజు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్న వీడియోలను ప్రదర్శించారు. నువ్వులరేవు ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థి శివ మృతి సంఘటనలో శివాని కాలేజీ యాజమాన్యం తో సెటిల్మెంట్, బాలిక ఆత్యాచార ఘటనను టీడీపీకి అంటగట్టడం, డోకులపాడు మాజీ సర్పంచ్ రామకృష్ణపై దాడి ఘటనలో అప్పలరాజుకు మైండ్ పని చేయడం లేదన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు వజ్జబాబురావు, నాగరాజు, లోడగల కామేష్, పిరుకట్ల విట్టల్, మల్ల శ్రీనివాసరావు, చంద్రశేఖర్ త్యాడి, సూర్యనారాయణ, సవర రాంబాబు, కృష్ణారావు, కృష్ణమూర్తి, సప్ప నవీన్ తదిరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌పై వైఎస్ఆర్సీపీ నాయకుడు దాడి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం డోకులపాడు మాజీ సర్పంచ్ మండల టిడిపి నాయకులు అంబటి రామకృష్ణ పై అదే గ్రామానికి చెందిన మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు వైఎస్ఆర్సీపీ నాయకుడు యంపల్లి పాపారావు దాడి చేసారు. ఈ సంఘటనపై వజ్రపుకొత్తూరు ఎస్సై ఎం.నిహాల్ తెలిపిన వివరాలు ప్రకారం ఇటీవల గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంఘం సమావేశం నిర్వహించారు. దీనికి మాజీ సర్పంచ్ రామకృష్ణ తో పాటు య%శీ%వల్లి పాపారావు కూడా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ హయంలో మత్స్యకార భరోసా ఎంపికైన లబ్ధిదారులు నుండి వసూలు చేసిన మొత్తాలు విషయంలో ఇరువురి మధ్య వాదోపవాదాలు జరిగాయి. అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను సంఘానికి జమ చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకుని పాపారావు దాడికి పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. డోకులపాడు నుంచి గంగాధరపల్లి వరకు తారు రోడ్డు పనులు గత కొన్ని రోజులుగా జరుగుతున్నాయి. రామకృష్ణ తన తోట నుంచి తిరిగివస్తూ తారురోడ్డు పనులు పరిశీలిస్తున్న సమయంలో పాపారావు ఆయన పైకి దాడికి పాల్పడ్డారు. ద్విచక్ర వాహనంపై ఉన్న రామకృష్ణను కిందకు లాగి చేతులతో గుద్ది అన్ని విషయాల్లో జోక్యం చేసుకోవద్దని బెదిరించాడు. స్థానికులు రామకృష్ణను పలాస ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎస్ఐ నిహాళ్ ఆస్పత్రికి చేరుకుని బాధితుడి నుంచి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై టిడిపి నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టిడిపి నాయకులు గోరకల వసంత స్వామి, సూరాడ మోహనరావు, కర్నీ రమణ, అరసవల్లి ఉమామహేశ్వర రావులు ఆసుపత్రికి వెళ్లి రామకృష్ణను పరామర్శించారు. అలాగే ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు డొక్కరి శంకర్ బి నాగరాజు జోగ మల్లి వడ్డీ యాదగిరి , మల్లిపెద్ది నరేంద్ర వంకల కూర్మ రావు, మాజీ ఎంపీపీ వసంత స్వామి తదితరులు పరామర్శించారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిశీలించాలని యూనియన్ నాయకులు ఎన్ గణపతి డి. శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా అసంపూర్తిగా ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. యూనియన్ నాయకులు కె వెంకట్, బి కుర్మా రావు,లు మాట్లాడుతూ పెరుగుతున్న మున్సిపాలిటీ కి తగ్గట్టుగా శానిటేషన్ కార్మికులను భర్తీ చేయాలని, చనిపోయిన - రిటైర్ అయిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సమ్మె కాలంలో జరిగిన ఒప్పందం ప్రకారం సంక్రాంతి కానుక వెంటనే చెల్లించాలని, గతంలో చేసిన సమ్మెలో అంగీకరించిన వాటికి జి ఓ లు విడుదల చేయాలని, పి యఫ్ అకౌంట్స్ లో లోటు పాట్లు సవరించాలని, పని ముట్లు అందించాలని, సబ్బులు, నూనెలు, యూనిఫామ్, చెప్పులు కార్మికులకు ఇవ్వాలని కోరారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం కమిషనర్ ఎన్ రామారావు కు అందజేశారు. ఈ సందర్భంగా తన పరిధిలోని సమస్యలు వారంలోగా పరిష్కరిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. మిగిలినవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని చెప్పారు. కార్యక్రమంలో సి హెచ్ మురగన్, యం రవి, యస్ రమేష్ ,కె ఈశ్వరరావు, ఎన్ తిరుపతి, యస్ శంకర్, గులాబీ, శకుంతల,పి సీతమ్మ,తదితరులు తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

మరోసారి గృహ నిర్బంధంలో డాక్టర్ సీదిరి..
బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

విశాలాంధ్ర - పలాస : బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, ఎన్ని రోజులు పోలీస్ లు నిర్బంధిస్తారో చూస్తానని మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం ప్రగతి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో గత 10 రోజులుగా ఆడపిల్లలపై అత్యాచారాలు, దౌర్జన్యాలు, అలాగే వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్లబుచ్చుకుంటున్నారని, తెలుగుదేశం పార్టీ రోజుకొక డైవర్షన్ తో పరిపాలన కొనసాగిస్తున్నారని మాజీమంత్రి డా. సీదిరి అప్పలరాజు విమర్శించారు. నియోజకవర్గంలో జరుగుతున్న వరుస సంఘటనలకు నిరసనగా ఇంటినుండి బయటకు వచ్చిన తనను రెండో రోజు కూడా హౌస్ అరెస్ట్ చేశారని, అలాగే వివిధ స్థాయిలో ఉన్న మూడు మండలాలు మరియు మున్సిపాలిటీ నాయకులను బెండి గేటు, అక్కుపల్లి, మొగిలిపాడు, హరిపురం మరియు వివిధ ప్రాంతాల్లో పోలీసు బలగాలు నిర్బంధించారని మండిపడ్డారు. ఇది తెలుగుదేశం పార్టీ నిరంకుశ పాలనకు నిదర్శనంగా భావిస్తున్నానని పలాస నియోజకవర్గం ప్రజలకు పాత రోజులు నెలకొన్నాయని భయాందోళనలో ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ నియోజకవర్గంలో మొదలైన అణచివేత..పోలీసుల గుప్పిట్లో వైయస్సార్ నాయకుల నిర్బంధం...ఇంతటి దౌర్భాగ్యం 1980-95 తరువాత ఇదే మొదటిసారి అని ప్రజలు ఆశ్చర్య పోతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యం ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు సైతం రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలిపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

82 పాఠశాలలకు టాయిలెట్ లిక్విడ్ పంపిణీ

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలో 82 ప్రభుత్వ పాఠశాలలకు టాయిలెట్ మెయింటెనెన్స్ లిక్విడ్ మెటీరియల్ సోమవారం మండల విద్యాశాఖాధికారులు, ఎం.శాంతారావు, పి.దాలినాయుడు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ 6నెలలకు ఒకసారి పాఠశాలలకు అందచేసే, టాయిలెట్ మెయింటెనెన్స్ లిక్విడ్‌ను పాఠశాలల్లో వున్న బాత్రూమ్‌లకు, టాయిలెట్‌లకు ఉపయోగించి, పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం: ప్రజలు సంతృప్తి చెందేలా, త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు న్నారు. సోమవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) మీకోసం కార్యక్రమం జిల్లా రెవిన్యూ అధికారి అధ్యక్షతన జరిగింది. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీద్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి 142 అర్జీలను జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావుతో పాటు జిల్లా పరిషత్ సీఈఓ శ్రీధర్ రాజు, ఉప కలెక్టర్ అప్పారావు స్వీకరించారు. సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో 15 మందికి కారుణ్య నియామకాలలో భాగంగా నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి మీనాక్షి, డిసిహెచ్ఎస్ డా. కళ్యాణ్ బాబు, డ్వామా పిడి సుధాకర్, ఐసిడిఎస్ పిడి శాంతిశ్రీ, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వరప్రసాద్, డిఆర్డిఏ, విద్యా శాఖ, విద్యుత్తు, ల్యాండ్ సర్వే, పోలీసు వివిధ శాఖల ద్వితీయ శ్రేణి అధికారులు పాల్గొన్నారు.

డిల్లీరావు చేసిన దాడిని ఖండించండి

సిపిఐ ఎంఎల్ నాయకులు సన్యాసి రావు, రామారావు

విశాలాంధ్ర - పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి తాళబద్ర గేటు వద్ద ఈ నెల 25న రాత్రి రెండు గంటల సమయంలో ఇద్దరు మహిళలు, అబ్బాయి (సందీప్,సుదీష్ణ, నాగమణి) పైన మండల తెలుగు దేశం యువత అధ్యక్షుడు కిక్కర డిల్లీ రావు,తన అనుచరులతో కలిపి తీవ్రంగా కొట్టి, దాడిచేసిన సంఘటనను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం కాశిబుగ్గలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జెస్సీ ఈవెంట్స్ లో వచ్చిన కలతలు నేపద్యంలో సుదీష్ణ, సందీప్‌లు పక్కకు తప్పుకొని వారు స్వంతంగా కళా ప్రదర్శనలు చేస్తున్నారని దీనిని ఢిల్లీరావు జీర్ణించుకోలేక ఈ దాడికి పాల్పడ్డాడని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, రైతాంగ నాయకులు మద్దిల రామారావులు ఆరోపించారు. బాధితులను రాత్రి 2 గంటలకు ప్రశ్నించడానికి సమయం దొరికిందా అని ప్రశ్నించారు. వాళ్ళ రక్షణ కోసం అర్ధరాత్రి సమయంలో 100 ఫోన్ చేసిన తరువాత పోలీసులు వచ్చి రక్షించారని బాదితులు పేర్కొన్నారన్నారు. తెల్లవారే సమయంలో బొడ్డపాడు గ్రామంలో తిరిగి మమ్మల్ని న్యాయం చేయండని చెబితే స్పందించటం జరిగిందని రామారావు పేర్కొన్నారు. ఇంతలో సోషల్ మీడియాలో రామారావు, కైలాస్ లని ఢిల్లీ రావు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సంఘటనలో తమకు ప్రత్యేకమైన శ్రద్ధలు లేవని తెలిపారు.మహిళలకు అన్యాయం జరిగితే స్పందిస్తామని, అలాగే ఆ రోజు పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ ను కలిసామన్నారు. ఎన్నికలలో, ర్యాలీలో తన కుమార్తె డాన్స్ లు వేసిందని దానికి వడ్డీ గా మాకు కెడిఆర్ ఇచ్చాడని తల్లి నాగమణి ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. ఢిల్లీ రావు హింసించిన తీరును ఆమె తట్టుకోలేక సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తపరిచారన్నారు. దీనికి కెడిఆర్ స్పందించి వాళ్ళతో పాటు అసత్య ఆరోపణలు చేయటం ద్వారా సోమవారం కాశీబుగ్గలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయమని

తెలిపారు.ఈ సందర్భంగా పలాస ప్రదమ మహిళా శాసన సభ్యులు గౌతు శిరీష స్పందించి కెడిఆర్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని,తన పై చర్యలు చేపట్టాలని కోరారు. సుదీష్ణ నాగమణి లకు రక్షణ కల్పించాలని కోరారు. స్పందించే గుణం గల ఎమ్మెల్యే శిరీష ఇటీవల జరిగిన మైనర్ బాలికల ఆత్యాచారం పై ముందు వరుసలో ఉండి ఖండించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, మహిళలపై దాడి పైన కూడా స్పందించి ,కెడిఆర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పలాస నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యలు నెలకొన్నాయని వైసిపి,డిటిపి ల మధ్యన సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని శాంతి భద్రతలు సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. పలాస నియోజకవర్గంలో సామాన్యులకు రక్షణ లేదని పేద బడుగు వర్గాల మహిళల పక్షాన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ, అఖిల భారత ప్రగతి శీల మహిళా సంఘం ఐప్వా ముందుంటుందని తెలిపారు. ఈ సంఘటనపై పోలీస్ లు స్పందించిన తీరుపై ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, రైతాంగ నాయకులు మద్దిల రామారావు, ఎఐసిసిటీయు నాయకులు దున్న శ్రీనివాస్,కుత్తుం దుష్యంత్,పాతనపల్లి కామేశ్వరరావు, పోతన పల్లి అప్పారావు,కుత్తుం లోకనాధం, కైలాస్, జగదీష్,లు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కి పసుపు రంగు వేస్తాం

దాడి చేసిన నేరస్థులపై పోలీస్ చర్యలు ఏవి..?

న్యాయం జరగకపోతే ప్రైవేటు పోలీస్ స్టేషన్ ఏర్పాటు

విశాలాంధ్ర - పలాస: పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో పచ్చ రౌడీలు రెచ్చిపోయి మహిళలు, చిన్నారులు తేడా లేకుండా దాడులకు పాల్పడుతున్న పట్టించుకోని పోలీస్ స్టేషన్లు ఎందుకని, ప్రజలకు రక్షణ ఇవ్వకుండా అధికార టిడిపి నేతలకు మాత్రం ఆశ్రయమిస్తున్న పోలీస్ స్టేషన్ లపై తెలుగు దేశం పార్టీ బోర్డులు పెట్టి, కార్యాలయాలకు పసుపు రంగు వేస్తామని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజులు హెచ్చరించారు. సోమవారం డాక్టర్ సీదిరి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరి సమావేశంలో వారు మాట్లాడారు. గడిచిన నెల రోజుల్లో పలాస లో ఇద్దరు మైనర్ బాలికలపై అత్యాచారం జరిగిన, మైనర్ బాలికపై దాడి జరిగిన పోలీస్ లు నేటి వరకు మెతక వైఖరి వహిస్తూ, సంఘటనతో సంబంధంలేని సెక్షన్లతో కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు. రెండు రోజులు కిందట రోడ్డు పై ఉన్న ఇద్దరు వైసిపి కార్యకర్తలపై టిడిపి కార్యకర్త దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడని భయాందోళనలతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన విషయం తెలుసుకొని, కేసు పెట్టడానికి వెళ్తారా..? అంటూ టిడిపి గుండాలు వారిద్దరు పై పోలీస్ స్టేషన్ లోనే పోలీసుల సమక్షంలో విచక్షణారహితంగా దాడి చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ దాడి చేసిన వ్యక్తులపై క్లేసు నమోదు చేయకుండ, దెబ్బలు తిన్న వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పోలీసులకు వైసిపి వారే టార్గెట్ అయితే నాయకులు కార్యకర్తలు అందరిపై కేసులు నమోదు చేసుకోవాలని ఎద్దేవా చేశారు. జిల్లా లో శాంతి భద్రతలు గాడి తప్పుతున్న, చేస్తలుడిగి చూస్తున్న జిల్లా ఎస్పీ చేతకాని పోలీస్ బాస్ అని జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డిని అభివర్ణించారు. ఇలాగే ఉంటే జిల్లా లో అన్ని పోలీస్ స్టేషన్లకు పసుపు రంగు వేస్తామని, అది ఎస్పీ ఘనత గా జిల్లా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పోలీస్ లు వారి బాధ్యతలు మర్చిపోవడంతో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. ప్రజలకు రక్షణకోసం చట్ట సభల్లో తయారుచేసిన చట్టాలు సరదా కోసమా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలంలో దిశ యాప్, జిల్లా కో మహిళా పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తే, వాటిని కూటమి ప్రభుత్వ కాలం లో నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రజలు అధికారం ఇచ్చి ఐదు నెలలు కాలం లోనే నంద్యాల, బద్వేల్, తెనాలి, హిందూ పురం, వాటి సరసన పలాస ను చేర్చారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ ను నిర్వీర్యం చేసారని ఆరోపించారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో కార్యకర్తలు, నాయకులు చేతులు కట్టేసారని, రాబోయే 2027 లేదా 29 లో వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టాక పరిస్థితులు గతం లా ఉండవని హెచ్చరించారు. నాలుగు నెలల్లో ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చలేక, తప్పు ద్రోవ పట్టించేందుకు నాలుగు డైవర్షన్ వార్తలు తెచ్చిన ఘనత చంద్రబాబుదని ఆరోపించారు. రెండు రోజులు నుండి దాడికి గురైన కార్యకర్తలను పరామర్శకు వెళ్తామంటే రాత్రి లేదు పగలు లేదు. నిర్బందమా, పోలీస్ రాజ్యమా.. అని ప్రశ్నించారు. ఎస్పీ ప్రజల కోసం గ్రీవెన్స్ నిర్వహించడం కాదని, అవి రిజిస్టర్ చేసి పరిష్కరించాలని కోరారు. వైసిపి కార్యకర్తలను నాయకులను భయపెట్టి అణచి వేయాలని చూస్తే, వెనక్కి తగ్గేది లేదని ధైర్యంగా ఎదుర్కొంటామని చెప్పారు. అవసరమైతే ప్రైవేటు పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. పోలీస్ లు చేతులెత్తేస్తే రైట్స్ కోర్టులను

ఆశ్రయిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు చంద్రబాబు కుట్ర చేస్తున్నారని, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఒక్క పోర్టు కూడా నిర్మాణం చేయని చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి నిర్మించిన పోర్టులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు చూస్తున్నారని ఆరోపించారు. ఐదు నెలలకే ప్రజా విశ్వాసం కూటమి ప్రభుత్వం కోల్పోయిందని, ప్రజలతో కలిసి రోడ్డు ఎక్కక తప్పదు అన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీలు డొక్కరి దానయ్య, ఉంగ సాయి కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర బుజ్జి , వైసీపీ సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మన్మధరావు, రమణలకు పరామర్శ : పోలీస్ స్టేషన్ లోనే టిడిపి నేతలు దాడి చేసిన రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు ప్రధాన అనుచరులు మొదలవలస మన్మధరావు, అల్లు రమణలను సోమవారం కాశీబుగ్గ లో మన్మధరావు నివాస గృహం లో స్థానిక వైసీపీ నేతలతో కలిసి మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు లు పరామర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం నాయకత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిందితులకు శిక్ష పడే వరకు వైసిపి పోరాటం చేస్తుందన్నారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఉన్నారు.

అధ్వానంగా సారవకోట గ్రంథాలయం

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం సారవకోట లో సాక్షాత్తు మహాత్మా గాంధీ నిద్రించిన నేల ఈ గ్రంథాలయం స్వాతంత్ర ఉద్యమం సత్యాగ్రహ పోరాటంలో భాగంగా ఈ ప్రాంతాన్ని కాలినడకతో వచ్చిన మహాత్మా గాంధీ ఒక రాత్రి ఇక్కడ బస చేశారని స్థానికులు చెపుతున్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక మహాత్మా గాంధీ స్మారక గ్రంథాలయంగా తీర్చిదిద్దారు. నాటి నుండి నేటి వరకు ఈ ప్రాంతంలోనే ఒక ఆదర్శవంతమైన గ్రంథాలయంగా గుర్తింపు పొందింది. ఇక్కడ పని చేసే వ్యక్తులు పాఠకుల కోసం ఉదయం నుండి రాత్రి 7:00 సమయం వరకు పనిచేయడం గొప్ప విశేషం. ఇటువంటి మహాత్ముని పేరు పెట్టిన గ్రంథాలయానికి కనీసం రంగులు వేసే దాతలు లేక ప్రభుత్వం పట్టించుకోక అధ్వాన్నంగా మారింది. ఎందరో అజ్ఞానవంతులను విజ్ఞానంగా మార్చి తీర్చిదిద్దగలిగిన ఈ గ్రంథాలయాన్ని స్థానిక నేతలతో పాటు జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు పరిశీలించి గ్రంథాలయ భవన ప్రాంతాన్ని గ్రంథాలయానికి అంగరంగ వైభవంగా తీర్చవలసిన బాధ్యత ఉందని పలువురు పాఠకులు అభిప్రాయం వ్యక్తపరిచారు.

క్రీడలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తాం

ఏయూలో శ్రీరామనేని కోదండరామయ్య క్రీడా భవనం ప్రారంభం

విశాలాంధ్ర -విశాఖపట్నం: క్రీడలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించే దిశగా కృషి చేస్తామని విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.పి శ్రీ భరత్ అన్నారు. సోమవారం ఉదయం ఏయు సిల్వర్ జూబ్లీ క్రీడమైదానం లో బాస్కెట్ బాల్ మైదానం ఎదురుగా భారతీయ బాస్కెట్ బాల్ కోచ్ స్వర్గీయ శ్రీరామనేని కోదండరామయ్య స్మారక క్రీడా భవనాన్ని ఆయన ప్రారంభించారు. శ్రీరామనేని కోదండరామయ్య విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడా రంగానికి కోదండ రామయ్య చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన స్ఫూర్తిని కొనసాగించే దిశగా మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. శ్రీరామనేని కోదండరామయ్య చేసిన మంచి పనులను ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, నేటితరం పిల్లలు స్మార్ట్ ఫోన్లకు బానిసలు అవుతున్నారని, వీరిని క్రీడలకు దగ్గరగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో క్రీడలకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేస్తామని చెప్పారు. క్రీడలను ప్రోత్సహించే నాయకత్వం రాష్ట్రంలో ఉందని చెప్పారు. క్రీడా పాఠశాలలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల,కళాశాల స్థాయిలో అథ్లెటిక్స్ అభివృద్ధి చేయాలని సూచించారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్(కేశినేని చిన్ని) మాట్లాడుతూ జాతీయస్థాయిలో క్రీడలకు గుర్తింపు తెచ్చి, వాలీబాల్ రంగంలో ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దిన కోదండరామయ్య మా ప్రాంతం వ్యక్తి కావడం తమకెంతో గర్వకారణం అన్నారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కోదండ రామయ్య స్ఫూర్తిని ఆయన కుటుంబ సభ్యులు ముందుకు తీసుకువెళ్లడం మంచి పరిణామం అన్నారు. ప్రభుత్వపరంగా క్రీడాకారులను ప్రోత్సహించడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని చెప్పారు. శాసనసభ్యులు పి.వి.జి.ఆర్ నాయుడు(గణబాబు) మాట్లాడుతూ తన గురువుగా శ్రీరామనేని కోదండరామయ్య తో ఉన్న అనుబంధం అనిర్వచనీయమన్నారు. విశాఖ వాసుల గుర్తించుకునే విధంగా ఈ కార్యక్రమం నిలిచిందని చెప్పారు. మాజీ మంత్రి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు మాట్లాడుతూ క్రీడాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఏకైక వ్యక్తి కోదండరామయ్య అని, ఆయనతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. శ్రీరామనేని కోదండరామయ్య కుమారుడు శ్రీధర్ మాట్లాడుతూ తన తండ్రికి క్రీడలు తప్ప వేరే ధ్యాస ఉండేది కాదన్నారు. ఆయన పేరు మీదుగా చిరస్థాయిగా నిలిచే పని చేయాలని ఏయూలో ఈ భవనాన్ని నిర్మించామన్నారు. ఈ ప్రక్రియలో ఏయు అందించిన సహకారం మరువలేమని చెప్పారు. 250 మంది కూర్చునే విధంగా అధునాతన ఏసీ ఆడిటోరియం దాదాపు రెండు కోట్లకు పైగా ఖర్చు చేసి నిర్మించడం జరిగిందని చెప్పారు.

కార్యక్రమంలో భాగంగా ఒలంపిక్ క్రీడాకారిణి ఏర్రాజీ జ్యోతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు ఐదు లక్షల రూపాయల చెక్కును దాతలు బహూకరించారు. కార్యక్రమంలో

ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఏ.యూ విసి ఆచార్య జి.శశిభూషణరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. నరసింహ రావు,శ్రీ రామనేని కోదండ రామయ్య సోదరుడు ఏ పి ఓలింపిక్ అసోసియేషయిన్ మెంబెర్ ,శ్రీ రామనేని రామలింగ ప్రసాద్, క్రీడా విభాగాధిపతి ఆచార్య పల్లవి, సంచాలకులు ఆచార్య ఎన్. విజయ మోహన్, విశ్రాంత ప్రిన్సిపల్ ఆచార్య బి ప్రసాదరావు, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ప్రొఫెసర్ షారోన్ రాజు,కోదండరామయ్య కుటుంబ సభ్యులు, అర్జున ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు, కోదండ రామయ్య శిష్యులు, ఓలింపిక్ విశాఖ సెక్రటరీ కే సూర్యనారాయణ, ఓలింపిన్ మాణిక్యాలు నాగేశ్వరరావు అభిమానులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.